# సీతారాముల కల్యాణం.. రమణీయం

- కన్నుల పండువగా సాగిన సీతారాముల వారి పెండ్లి వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు
- పూజలు, పల్లకీ సేవలో పాల్గొన్న ఎమ్మెల్యేలు
- వేడుకల అనంతరం అన్నదానాల నిర్వహణ



సీతారాముల కల్యాణ మహోత్సవంలో పూజలు నిర్వహిస్తున్న దంపతులు, వేడుకల్లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం ప్రతితినిధులు




సీతారామచంద్రుల కల్యాణ మహోత్సవంలో పూజల అనంతరం పల్లకీసేవ నిర్వహణకు హాజరైన సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్










ముషీరాబాద్/సికింద్రాబాద్/సనత్‌నగర్/కంటోన్మెంట్, ఏప్రిల్ 6: సీతారాముల కల్యాణోత్సవం పలు నియోజకవర్గాల్లో ఘనంగా జరిగింది. పలు ఆలయాల్లో సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుక రమణీయంగా సాగింది. వేలాదిమంది భక్తజన సందోహం నడుమ కోలాహలంగా నిర్వహించారు. రాంనగర్ రామాలయం, రాంనగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణ వేడుక సాగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, రామాలయం చైర్మన్ ఆనంద్, ఆర్యవైశ్య సంఘం నేతలు వి.సుధాకర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ చౌరస్తాలో జరిగిన సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవానికి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు జి.పవన్‌కుమార్‌గౌడ్‌తో కలిసి పల్లకి సేవలో పాల్గొన్నారు. కార్పొరేటర్ కుర్మ హేమలత, ఆలయ ఈవో సత్యమూర్తి, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, ప్రేమ్ కుమార్, మహేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ముక్క శీను తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేట్‌లోని బీజీఆర్‌నగర్ హనుమాన్ ఆలయంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ కార్పొరేటర్‌తో కలిసి హాజరయ్యారు. కల్యాణోత్సవాన్ని తిలకించిన తర్వాత పూజలు నిర్వహించారు.

చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువ నాయకుడు ముఠా జయసింహ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ జానకి సుధాకర్, కార్యనిర్వహణ అధికారి మాచర్ల దేవానాథం కార్యక్రమాలను పర్యవేక్షించారు. లక్ష్మీగణపతి ఆలయంలో కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎంపీ అనిల్ కుమార్‌యాదవ్, ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మారిశెట్టి నర్సింగ్‌రావు, కార్యనిర్మాణ అధికారి లక్ష్మారెడ్డిని కార్యక్రమంలో పర్యవేక్షించారు.

చిక్కడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కల్యాణం జరిగింది. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు శ్రీనాథ్‌గౌడ్, కార్య నిర్మాణాధికారి అన్నపూర్ణ పాల్గొన్నారు బాగ్‌లింగంపల్లిలోని సాయిబాబా ఆలయంలో కల్యాణం జరిగింది. ఎమ్మెల్యే గోపాల్ హాజరయ్యారు. ఆలయ ట్రస్ట్ వ్యవస్థాపక వైస్ చైర్మన్ పెద్దోళ్ల గంగా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మరాజగౌడ్ పాల్గొన్నారు.

అడ్డగుట్ట డివిజన్‌లో వేడుకలు జరిగాయి. తుకారంగేట్ పహాడి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో ఆలయఅభివృద్ధి, పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలు నిర్వహించారు. అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మిశ్రీనివాస్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తనయుడు బీఆర్ఎస్ యువనేత రామేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. నార్త్ లాలాగూడలోని ద్యాసాంజనేయ స్వామి ఆలయంలో శేషం మధుసూదనాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలు నిర్వహించారు. చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, లాలాగూడ సీఐ రఘుబాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాలకూర శ్రీనివాస్‌గౌడ్ పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు చుక్కల వేణు, శ్రీనివాస్‌గౌడ్, తిరుమలేష్, సంతోష్‌గౌడ్, ప్రవీణ్, కిషోర్, కుమార్, బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, సునీల్, అమర్ తదితరులు పాల్గొన్నారు

మెట్టుగూడ కేశవ్‌నగర్‌లో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు వేడుకలను నిర్వహించారు.

అడ్డగుట్ట, సీతాఫల్‌మండి, మెట్టుగుడ, తార్నాక, బౌద్ధనగర్ చైత్ర ప్రాంతాల్లో రామ, హనుమాన్ ఆలయాల్లో పూజలు జరిగాయి. సీతారాంనగర్‌లోని రామాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు.

సనత్‌నగర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు.

రాంగోపాల్‌పేట జీరాకాలనీలోని జైభజరంగ్, బాలాజీ, విక్టోరియా రాణి గంజ్‌లలో కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు అత్తిలి మల్లిఖార్జున్‌గౌడ్, అత్తిలి అరుణగౌడ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, కిషోర్‌కుమార్, ఆంజనేయులు, వెంకట్‌బాబు, మహేష్‌యాదవ్, గణేష్, అరుణ్ భట్ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట డివిజన్ కేసరి హనుమాన్ ఆలయం, భగవంతాపూర్ ఆంజనేయ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. సీజీరోడ్‌లోని కృష్ణానగర్‌కాలనీలో ఎమ్మెల్యే తలసానిని సన్మానించారు. కార్పొరేటర్ టి.మహేశ్వరి, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నరేందర్ రావు, శ్రీహరి, శేఖర్, ఆరీఫ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

అమీర్‌పేట డివిజన్ ధరంకరం రోడ్, గంగు బాయి బస్తీ, బీ టైప్ క్వార్టర్లలో పూజలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ శేషకుమారి, డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్‌యాదవ్, సంతోష్ మణి కుమార్, ప్రవీణ్‌రెడ్డి, కూతురు నర్సింహ, బలరాం, బాబా తదితరులు పాల్గొన్నారు.

సనత్‌నగర్ డివిజన్ సెవెన్ టెంపుల్స్‌లో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. జెక్‌కాలనీ, సీ టైప్ క్వార్టర్స్, సుందర్‌నగర్, ఉదయ్‌నగర్ కాలనీ, రవీందర్‌నగర్, భగత్‌సింగ్ పార్క్‌లలో కల్యాణం నిర్వహించారు. కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్‌రెడ్డి, నాయకులు కర్ణాకర్‌రెడ్డి, పియూష్‌గుప్తా, భూపాల్‌రెడ్డి, జెక్‌కాలనీ ప్రతినిధులు సుబ్బరాజు, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్‌గౌడ్ వేడుకల్లో పాల్గొని అన్నప్రసాద పంపిణీ ప్రారంభించారు.

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని లక్ష్మీగణపతి ఆలయంలో కల్యాణం వైభవంగా నిర్వహించారు, ఎంపీ లక్ష్మణ్, కార్పొరేటర్ పావని దర్శించుకున్నారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మార్శెట్టి నర్సింగ్‌రావు, కార్యనిర్మాణ అధికారి లక్ష్మారెడ్డిని పర్యవేక్షించారు.

బోయిన్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారంలో వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు పలు దేవాలయాల వద్ద సీతారాముల కల్యాణాలను వీక్షించారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు.

శ్రీరామ నవమి సందర్భంగా స్పై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని అనాథలకు దుస్తులు అందజేశారు.



సనత్‌నగర్ హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ శేషకుమారి, తదితరులు



వివేక్‌నగర్ ఆంజనేయ ఆలయంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జై సింహ



పూజల అనంతరం సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు



సీతాఫల్ మండిలో సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్ తదితరులు



మూడో వార్డు దండు మారెమ్మ ఆలయంలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత గజ్జెల నాగేష్, బోర్డు మాజీ సభ్యురాలు అనితా ప్రభాకర్, బీఆర్ఎస్ యువజన నాయకులు సాయికిరణ్, తదితరులు



బోయిన్‌పల్లి నందమూరినగర్‌లో కల్యాణ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్ దంపతులు



పహాడీ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి, బీఆర్ఎస్ యువనేత రామేశ్వర్‌గౌడ్



ముషీరాబాద్ పరిధిలోని రామాలయంలో సీతారామచంద్రుల కల్యాణ మహోత్సవ దృశ్యం



లాల్‌బజార్ మహంకాళి ఆలయ ప్రాంగణంలో సీతారాముల కల్యాణ వేడుకల్లో పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ మురళీముదిరాజ్ దంపతులు, మహోత్సవాలకు హాజరైన భక్తులు




సీతారాంనగర్‌లోని రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు



ఆంజనేయస్వామి ఆలయంలో వేడుకల్లో పాల్గొన్న చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, లాలాగూడ సీఐ రఘుబాబు, కమిటీ ప్రతినిధులు



చిక్కడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కన్నుల పండువగా స్వామి వారి కల్యాణోత్సవం



బోయిన్‌పల్లి ఆలయంలో సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొని పూజలు చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, సభ్యులు

బొల్లారం, ఏప్రిల్ 6: కంటోన్మెంట్‌లో నెలకొన్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బోర్డు మాజీ సభ్యులతో కలిసి ఆదివారం ఎంపీ రాజేందర్‌కు సిఖ్‌విలేజ్‌లో వినతిపత్రం అందజేశారు. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఐదేండ్లుగా కంటోన్మెంట్‌లో ఎన్నికలు లేకపోవడంతో పాలన సరిగాలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బోయిన్‌పల్లి లోని నేతాజీ పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్, లోకనాథ్, అనిత ప్రభాకర్, నలిని కిరణ్, సదా కేశవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఆదివారం త్యాగరాయ గానసభలో భక్తి సంగీత విభావరి జరిగింది. చింతలపాటి రామ్మూర్తి బృందం భక్తి గీతాలు ఆలపించి పలువురిని అలరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్రాంత జస్టిస్ నాగ మారుతిశర్మ పాల్గొని కళాకారులను అభినందించారు. వీఆర్కే ఫణి, లక్ష్మిరమ, ఓరుగంటి రాజ్యలక్ష్మి, రమణి, కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ కార్యదర్శి మద్దాలి రఘురాం తదితరులు పాల్గొన్నారు. **– ముషీరాబాద్, ఏప్రిల్ 6**

## పాస్టర్ అజయ్ బాబు అరెస్టు అక్రమం

అడ్డగుట్ట: నోటీసు ఇవ్వకుండా రాత్రి సమయంలో ప్రముఖ పాస్టర్ మద్దిశెట్టి అజయ్ బాబును పోలీసులు అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షుడు జెరూసలేం మత్తయ్య అన్నారు. ఆదివారం తుకారంగేట్ పోలీసులు పాస్టర్‌ను రిమాండ్ నిరసిస్తూ పాస్టర్లు తుకారంగేట్ పీఎస్ ఎదుట నిరసన చేపట్టారు. అడిషనల్ డీసీపీ అశోక్‌బాబు, ఏసీపీ కొండయ్య, సీఐలతో మాట్లాడారు. మత్తయ్య మాట్లాడుతూ పాస్టర్ అజయ్ పై ఇప్పటికే ఐదు కేసులు నమోదు చేశారని, బేషరతుగా విడుదల చేయాలన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 6: అనారోగ్యంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం 1వ నంబర్ లో ఆదివారం ఉదయం 9:40 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వయసు సూమారు 85 సంవత్సరాలు ఉంటాయని, ఒంటి పై తెల్లని పైజామా, తెల్లని కమీజు ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.